


# నవభూమి

## తెలంగాణ
అనుబంధం

26 మార్చి ,2025 బుధవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# యాచారం జోవియల్ పాఠశాల నిర్వాకం

- బోనఫైడ్ పేరిట విద్యార్థుల నుండి డబ్బులు వసూలు
- జిల్లా విద్యాధికారికి విద్యార్థులు ఫిర్యాదు
- ఎంఈఓను విచారణకు ఆదేశించిన డీఈవో

**పాఠశాల ఫీజులు మాత్రమే వసూలు చేశామన్న యాజమాన్యం**



**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థుల నుండి బోనఫైడ్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నట్లు విద్యార్థుల ఫిర్యాదుతో యాచారం జోవియల్ పాఠశాలపై జిల్లా విద్యాధికారి సీరియస్ అయ్యారు. ఈ మేరకు బోనఫైడ్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్న జోబియల్ పాఠశాల తీరుపై మండల విద్యాధికారిని విచారణకు ఆదేశించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు.. యాచారం మండల కేంద్రంలోని జోవియల్ హైస్కూల్‌లో పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల నుండి బోనఫైడ్ పేరిట రూ. 500 అధికంగా వసూలు చేస్తున్నారు దీనికి రశీదు సైతం ఇవ్వకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అవాక్కయ్యారు. పాఠశాల ఫీజులు చెల్లించినప్పటికీ బోనఫైడ్ లు, టిసిల పేరిట డబ్బులు వసూలు చేయడాన్ని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో పాటు దురుసుగా ప్రవర్తించడంతో చేసేది ఏమీ లేక కొంతమంది డబ్బులు చెల్లించి బోనఫైడ్ పొందారు. చెల్లించలేని కొంతమంది జిల్లా విద్యాధికారి సుశీలరావుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన మండల విద్యాధికారికి ఈ విషయమై విచారణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి జోవియల్ పాఠశాలలో మంగళవారం విచారణ చేపట్టారు. పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్, బానురేఖలను ప్రశ్నించారు. వారు పాఠశాల ఫీజులు మాత్రమే వసూలు చేశామని ఎలాంటి అదనపు డబ్బులు డిమాండ్ చేయలేదని ఆయనకు వివరించారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. అయితే విద్యార్థుల నుండి ముక్కు పిండి మరి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహించలేకపోతున్నారు. పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని కోరుతున్నారు. ఈ విషయంపై పాఠశాల యాజమాన్యం వాదన మరోలా ఉంది. విద్యార్థిని ఫీజు మాత్రమే చెల్లించారని పెద్ద మొత్తంలో చెల్లించాల్సి ఉన్నా.. తమ వద్ద లేవని కొంత మాత్రమే చెల్లించారని యాజమాన్యం పేర్కొనడం గమనార్హం

# ఇంటి అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు

- నేషనల్ మార్ట్ ఎదురుగా అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా నాలుగు కమర్షియల్ నిర్మాణాలు
- నాగారం మున్సిపల్ లో టీఎస్‌బి పాస్ చట్టాలు ఉన్న లేనట్టేనా..!?
- నాగారం కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇస్తే చట్టాలతో సంబంధం లేకుండా నిర్మాణం చేసుకోవచ్చా.. !?



**నాగారం,మార్చి 25,(నవభూమి న్యూస్):** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం నుంచి ఈ సి ఐ ఎల్ కు వెళ్లే ప్రధాన రహదారి నేషనల్ మార్ట్ ఎదురుగా అనుమతులకు విరుద్ధంగా ఏకంగా నాలుగు కమర్షియల్ నిర్మాణాలు నిర్మిస్తున్న నిర్మాణదారుడు. దీనికి వత్తాసు పలుకుతున్న నాగారం మున్సిపల్ కమిషనర్...




ప్రతిరోజు తమ కిందిస్థాయి సిబ్బంది విధుల్లో భాగంగా లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఏదేమైనప్పటికీ నాగారం ప్రధాన రహదారి పక్కన కమర్షియల్ నిర్మాణాలు జరుగుతుంటే అటువైపు కన్నెత్తి చూడని వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ అక్రమాలతో.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టడం అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటూ నాకు మా సార్ కు మామూలు ఇస్తే చాలు ఎలాంటి పర్మిషన్ అవసరం లేదని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న నాగారం మున్సిపల్ కమిషనర్ వైనం. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక నాయకులు,ప్రజా సంఘాలు ప్రజలు కోరుతున్నారు.



# కాళికామాత దేవాలయానికి హైడ్రా నోటీసులపై ఆగ్రహం

- హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వం
- ఆలయ భూములను అమ్ముకోవాలని చూస్తే సహించేది లేదు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ హెచ్చరిక

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 25:** 400 ఏళ్ల చరిత్ర గల కాళికామాత దేవాలయానికి హైడ్రా నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా ఇచ్చిన నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోకుంటే భక్తుల తిరుగుబాటుకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం భక్తులు, స్థానిక నాయకులతో కలిసి బిజెపి నేత రవికుమార్ యాదవ్ మంగళవారం అమ్మవారిని దర్శించుకుని స్థానిక నాయకులు, భక్తులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానక్రాంగూడ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి భక్తి శ్రద్ధలతో కొలిచే కాళికామాత అమ్మవారి ఆస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలను కించపరిచి, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వందల చరిత్ర ఉన్న ఆలయ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడానికి చూస్తున్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు పరిధిలో ఉన్న ఈ ఆలయ భూములకు హైడ్రా అధికారులు అత్యుత్సాహంతో నోటిసులు ఇచ్చి స్థానిక ప్రజలను, భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. హిందువుల ఆలయాల జోలికొస్తే హైడ్రా అయినా, ప్రభుత్వం అయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, హిందూ సమాజం, భక్తుల తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు. హైడ్రా ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కితీసుకోకుంటే భారతీయ జనతా పార్టీ అధిష్టానంతో చర్చించి ఆలయ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అల్టిమేటం ఇచ్చారు. హైడ్రా



అధికారులతో ఫోన్‌లో మాట్లాడి భక్తులను ఇబ్బందులు పెట్టవద్దని నోటీసులు ఉపసంహరించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దర్శన్ సింగ్, కైలాస్ సింగ్, శివ సింగ్, కన్నయ్య లాల్, బిజెపి నాయకులు గంగల రాధాకృష్ణ యాదవ్, కర్చర్ల ఎల్లేష్, తిరుపతి, వరలక్ష్మి, కవిత, బాలాజీ, మహేందర్, సుమన్, శూలాల్, అరుణ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్: బిల్డర్లపై గుస్సా

హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ నగరంలోని పలు చెరువులను పరిశీలించారు. ఖాజాగూడలోని కొత్తకుంట చెరువు ఎఫ్‌టీఎల్‌ను మట్టితో నింపుతున్న బిల్డర్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తకుంట ఎఫ్‌టీఎల‌్‌లో మట్టిని 3రోజుల్లో తొలగించాలని బిల్డర్లను హెచ్చరించారు. మట్టిని తొలగిస్తామని వంశీరామ్ బిల్డర్లు కూడా తెలిపారు.కొత్తకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని కమిషనర్ పరిశీలించారు. ఇదే విషయమై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని తెలుసుకోవడానికి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలని అన్నారు.

# ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి: టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 25, నవభూమి:** సమగ్ర ఇంటింటి సర్వే చేసిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్‌కు రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలని టిపిటిఎఫ్ (తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం) జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా ముఖ్య గణాంక అధికారి కె. విజయలక్ష్మికి టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ, గత సంవత్సరం నవంబర్ 4 నుంచి డిసెంబర్ 16 వరకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్‌కు ఇప్పటివరకు రెమ్యునరేషన్ చెల్లించకపోవడం దురదృష్టకరం. వారి కృషిని గుర్తించి వెంటనే చెల్లింపులు జరపాలని కోరారు. జిల్లా ముఖ్య గణాంక అధికారి కె. విజయలక్ష్మి స్పందిస్తూ, సర్వేకు సంబంధించిన బిల్లు ఇప్పటికే పంపించామని, కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా రెమ్యునరేషన్ ఇంకా ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్‌కు అందలేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే చెల్లింపులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, వెంపటి విజయరాజ్, పి. రమేష్, రహీముద్దీన్, అమితాబ్ తదితరులు పాల్గొన్నారు.

# సింజెంట కంపెనీవారు గ్లోబల్ టీం పర్యటన



**చేగుంట మార్చి 26 నవభూమి-** మండలంలోని పొలంపల్లి గ్రామంలో సింజంట కంపెనీ సస్టైనబిలిటీ గ్లోబల్ టీం పర్యటించి రైతుల మరియు లేబర్ భద్రత కోసం వారు ఇచ్చే గురించి అవగాహన కల్పించి రైతులతో మాట్లాడి రైతు అభిప్రాయాలు తెలుసుకున్నారు, అలాగే పొలంపల్లి సింజంట రైతులను మా నుండి మీకు ఎలాంటి సహాయం కావాలని అడిగితే మా ఊరికి బస్టాండ్ శిథిలమై ఉన్నది, దానిని పునర్నిర్మించాలని రైతుల తరపున ఆర్గనైజర్ చౌదం శ్రీనివాస్ అడిగారు, దానికి గ్లోబల్ హెడ్ సానుకూలంగా స్పందించాడు, ఈ కార్యక్రమంలో సింజంట మేనేజర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆశాల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి ప్రమాదం

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 25 :** తెలంగాణ రాష్ట్రంలోని ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని ఆశాలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు, రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య తీవ్రంగా ఖండించారు. తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ ఇచ్చిన హామీలు, కార్మిక హక్కులు గుర్తు చేస్తూ ఆశా, అంగన్వాడి టీచర్స్, మధ్యాహ్నభోజన కార్మికులు అసంఘటిత కార్మికులు శాంతియుత నిరసన చేసేందుకు ప్రయత్నిస్తే గత వారం రోజులుగా వీరిపైఅనేక ఆంక్షలు నిర్బంధాలు విధిస్తున్నారని కార్మికుల కార్మిక సంఘం నాయకుల వామపక్ష నాయకుల ఫోన్ల నెంబర్స్ లొకేషన్స్ ద్వారా ఇంటి వద్దకెళ్లి రాత్రి సమయాలలో హౌస్ అరెస్టు చేయటం నిర్బంధించటం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు. సోమవారం ఆశాలను అరెస్టు చేసిన దానికి నిరసనగా మంగళ వారం మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఆశాలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కెసీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

■ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్

**రామకృష్ణాపూర్-నవభూమి-** బీజేపీ నాయకులు, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని పట్టణ బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో బండి సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు తనపై కేసు నమోదు చెయ్యాలని ఫిర్యాదు అందజేశారు. అనంతరం రాజా రమేష్ మాట్లాడుతూ బండి సంజయ్ పైన తగిన చర్యలు తీసుకోవాలని లేని ఎడల తనను ఎక్కడ పడితే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. మరల కేసీఆర్ ను కానీ, బీఆర్ఎస్ పార్టీ పై నోరు జారితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్, రామిడి కుమార్, గడ్డం రాజు, టైలర్ రాజు, స్వరూప మాజీ ప్రజాప్రతినిధులు పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్, పారుపెల్లి తిరుపతి, జక్కనబోయిన కుమార్, యువ నాయకులు ఆర్నే సతీష్, కొండ కుమార్, లక్ష్మీ కాంత్, ఆశనవేణి సత్యనారాయణ, చంద్ర కిరణ్, సాయి కృష్ణ, దినేష్, క్రాంతి, నస్పూరి శివ, గోనె రాజేందర్, బుధగడ్డ రమేష్, ఉదయ్ పాల్గొన్నారు



# ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టు తగదు

■ సిఐటియు మండల నాయకులు ఆశన్న, ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయి లీల

**వీపనగండ్ల, మార్చి 26 నవభూమి-** ఆశా వర్కర్స్ యూనియన్ (సి.ఐ. టి యు) వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నిన్న హైదరాబాదులో ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా చేస్తున్న సందర్భంగా అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా వీపనగండ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయి లీల, సిఐటియు మండల నాయకులు ఆశన్న, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ,,, ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికల కంటే ముందు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనాలు ఇస్తామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు.



ప్రభుత్వం వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని అడుగుతే పోలీసులు పెట్టి అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 21,000 రూపాయలు ఇవ్వాలని, ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాణి, పార్వతమ్మ, సునీత, వెంకటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి టీకే తండా దుర్గమ్మ మహోత్సవాల్లో పాల్గొన్న -కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి మార్చి 25 (నవభూమి ):** రాయపర్తి మండలం, టీకే తండాలో దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా..తండావాసులు ఆహ్వానం మేరకు అమ్మవారికి తండా వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నబి మాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ మాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఏ సమస్యలు ఉన్న నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, ఆలయ అభివృద్ధికి, గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. రాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ నవీన్నా యకులు:- బాలాజీ నరసింహ రాజా తదితరులు పాల్గొన్నారు




# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

■ ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

■ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

**దమ్మపేట మార్చి 25 నవభూమి:** దమ్మపేట మండలంలో అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన అందరికి ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ దమ్మపేట లోని కాలనీలలో అనేక మంది నిరుపేదలకు ఉండటానికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక అనేక బాధలు పడుతున్న పట్టించుకునే నాథుడే లేడని, ఏ పార్టీ అధికారంలో ఉన్న వారి సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. ఓట్లకు ముందు మీ సమస్యలు పరిష్కరిస్తామని ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత మొఖం చాటేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్తామని చెప్పి పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి ఇవ్వలేదని, మల్లారం కాలనీలో నిరు ప్రయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలలో పేదల వేసుకున్న గుడిసెలను దుర్మార్గంగా తొలగించారని తొలగించిన వారికి ఈనాటికీ కూడా ఇళ్ల స్థలాలు చూపించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై ఉన్న ప్రేమ ఏంటో అర్థం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రతి నిరుపేదకు ఉండటానికి ఇల్లు నిర్మించుకోవడానికి ఇళ్ల స్థలం, అందరికీ ఇందిర ఇండ్లు ,ఇస్తామని చెప్పి అధికారం లో వచ్చి 15 నెలలు

## మృతి చెందిన బండారి కురుమయ్య కుటుంబానికి కుటుంబ సభ్యుల అసోసియేషన్ ఆర్థిక సాయం అందజేత



**వీపనగండ్ల, మార్చి 26 నవభూమి–** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన బండారు కురుమయ్య గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది.ఫ్యామిలీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగన్న ఆధ్వర్యంలో అ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని అలాగే 60 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఫ్యామిలీ మెంబర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ మరోసారి ఆపద్బాంధవులైన ఫ్యామిలీ మెంబర్స్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాము, రాధాకృష్ణ, బలరాం, కుమార్, కురుమయ్య, మోహన్, మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అపురూప ఘట్టం

### అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేంద్రుల గణపతికి ఘన సన్మానం

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.హుస్సేన్



**మెదక్ నవభూమిప్రతినిధి :** ప్రభుత్వ ఉద్యోగం లో పదవీ విరమణ ఓక అపురూప ఘట్టమని, ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ గణపతి పదవీవిరమణ పొందుతున్నసందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. హుస్సేన్ హాజరై పదవీ విరమణ పొందినా గణపతి దంపతులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చరిత్ర అధ్యాపకునిగా పనిచేస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పడి, విద్యార్థులకు అకడెమిక్ పాఠాలే కాకుండా జీవిత పాఠాలు కూడా నేర్పించారని కొనియాడారు. విధి నిర్వహణలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని అభినందించారు. పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఉన్నారు.

## ప్రధాని ప్రసంగాన్ని వక్రీకరించిన యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (నవభూమి ప్రతినిధి):** దేశ ప్రధాన మంత్రి ప్రసంగాన్ని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా మార్పిడి చేసి వక్రీకరించిన సౌర్స్ సంసాద్ టీవీ యూట్యూబ్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బిజెపి నాయకులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సదరు యూట్యూబ్ ఛానల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోదాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బీసీ, ఎస్సీ, ఎస్టీల విషయంలో చేసిన ప్రసంగాన్ని,

# మత సామరస్య పరిరక్షణలో

## తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది- బిల్లా సుధీర్ రెడ్డి

- కాట్రపల్లి మస్జిద్ లో దావత్ -ఏ-ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 26 నవభూమి–** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో మజీద్ ఏ మున్నిసా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావత్ –ఏ– ఇస్తార్ విందులో పాల్గొని, ముస్లిం సోదరులంద%శీ%రితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్రపల్లి మజీద్ సదర్ సాహెబ్ యాకూబ్ మరియు హాఫీ సాహెబ్ తాకిబ్ కు నూతన వస్త్రాలు బహుకరించి, అభినందనలు తెలిపారు ఈ వేడుకలో నాయకులు మాట్లాడుతూ బిరంజాన్



మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసం అని, 30 రోజులపాటు ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు,మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు, ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు మాజీ టీపిసిసి సెక్రెటరీ "బిల్లా సుధీర్ రేడ్డి తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి మహమూద్ మండల ముఖ్య నాయకులు :– జైపాల్ రేడ్డి, ఆకుల సురేందర్ రావు,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఐ రెడ్డి ఎల్లారెడ్డి ఎండి సైదులు రిపోర్టర్, ఎండి రియాజ్, ఎండి గౌస్, ఎండి ఫెరోజ్, హైమద్ షరీఫ్ యాకోబ్ పాషా, మరియు ముస్లిం సోదరులు స్థానిక నాయకులు తదితరుల పాల్గొన్నారు.

# ఆపదలో అన్నా అంటే ఆయన అడుగు ముందుకే

- నిలువెత్తు నిస్వార్థంతో కష్టాల్లో అండగా ఉంటున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి
- ఏ గడపకు బాధ వచ్చిన ఆయన సొంత కష్టంగా భావించే పరుపాటి శ్రీనివాస్ రెడ్డి










**రాయపర్తి మార్చి 25( నవభూమి)** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మరియు ప్రజల వ్యక్తిగా ఎలాంటి ఆపదలోనైనా నేనున్నానంటూ ముందుకొచ్చే పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేసే సేవలు దినదినానికి తన సేవలు రాష్ట్రస్థాయిలో చాలామందికి ఆపదలో ఆపద్బాంధవుడిగా ఆదుకుంటూ ప్రజల అభిమానాన్ని పొందుతున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఎలాంటి కష్టం వచ్చినా రాత్రనకా పగలనక తన బృందంతో కష్టం ఉన్న గడపకు ఆర్థిక సహాయం బియ్యం నూనె మరియు ఆసుపత్రికి లో ఆరోగ్యానికి సహాయంగా ఎంతో మందికి ఆదుకుంటున్నారు అని ప్రజలందరూ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రెడ్డిని అభినందిస్తూ ఆపద్బాంధవుడు భావిస్తున్నారు ముఖ్యంగా ఈరోజు రాయపర్తి మండల కేంద్రంలో రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత కుమార్ కుమారుడు ఐత షారుణ్ కుమార్ అనారోగ్యంతో వరంగల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ నుండి 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన. ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగారాయపర్తి మండల కేంద్రంలో కాసబోయిన సాయమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండల కేంద్రంలో మహబూబ్ నగర్ గ్రామం మాజీ సర్పంచ్ ఉండటి సురేష్ భార్య కు ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన.. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగారెడ్డి, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి

స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్ పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, ఎల్లస్వామి, ఉపేందర్ ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ లిరంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,లిగ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి , ఎండీ అక్బర్, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్ గబ్బేట యాకయ్య, కోలా సంపత్, ఎల్లస్వామి, ఉపేందర్ , గ్రామ పార్టీ ప ఐత రాజు, ఐత రవి, పిరని రవీందర్, పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అన్ని మతాల పార్టీ

### కేసీఆర్ హయాంలోనే మైనార్టీల సంక్షేమం

### బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు, మధుసూదనాచారి





**మెదక్ నవభూమిప్రతినిధి:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నే మైనార్టీలకు అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి కి బీటలు వేసిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని స్థానిక క్రిస్టల్ గార్డెన్ లో రంజాన్ మాసం ను పురస్కరించుకుని బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి,ఎమ్మెల్సీలు ఫారూఖ్ హుసేన్,శేరి సుభాష్ రెడ్డి లు హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గత పదేండ్ల పాలనలో బీఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని మతలను సమానంగా చేసిందని అన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నే మైనార్టీల కు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్,జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

## పోతిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### డిప్యూటీ జెడ్పి సీఈఓ చంద్రశేఖర్‌కి పివైఎల్ వినతి

**గుండాల మార్చి 25 నవభూమి:** పోతిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం గుండాల మండలం పర్యటనకు వచ్చిన డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్ కి పివైఎల్ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జెడ్పి డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కార్యదర్శి పర్శక రవి, మండల అధ్యక్షులు తాటి రమేష్ మాట్లాడుతూ పోతిరెడ్డిగూడెం గ్రామంలో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పునెం లక్ష్మయ్య ఇంటి నుండి బొడ్రాయి వరకు అలాగే అరెం నాగేష్ ఇంటి నుండి బొడ్రాయి వరకు ఈ రెండు సిసి రోడ్లు తక్షణమే నిర్మించాలని జెడ్పి డిప్యూటీ సీఈవో కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పివైఎల్ నాయకులు ఇసం సుధాకర్, ఎట్టి సుధాకర్, చింత కోటేశ్వరరావు, ఎట్టి రాంబాబు, పార్టీ నాయకులు పెండకట్ల పెంటన్న, చింత నర్సన్న, వాగబోయిన బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు చేత మోటివేషన్

# ట్రైనర్‌గా సర్టిఫికెట్ అందుకున్న, వీపనగండ్ల వాసి దీపిక

- వనపర్తి జిల్లా ఇంపాక్ట్ క్లబ్ ఇన్చార్జిగా ఎన్నికైన దీపిక రాము




**వీపనగండ్ల మార్చి 26 నవభూమి-** ఇంపాక్ట్ ఫౌండర్ మరియు ప్రముఖ మోటివేటర్ గంప నాగేశ్వరరావు చేత ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని గడ్డమీద దీపిక రాము అన్నారు. ఈనెల 22. 23 తేదీలలో రెండు రోజులపాటు హైదరాబాదు సికింద్రాబాద్ లోని మినర్వా గ్రాండ్ హెూటల్ లో జరిగిన రెండు రోజుల మోటివేషనల్ స్పీకర్స్ ట్రైనింగ్ క్లాసులలో వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన దీపిక మొదటి బహుమతి పొందడం జరిగింది. అదేవిధంగా ఇంపాక్ట్ వనపర్తి జిల్లా క్లబ్ ఇన్చార్జిగా నియమితులయ్యారు.రెండు రోజుల క్లాసులు ముగింపు దీపిక మొదటి బహుమతితోపాటు ఇంపాక్ట్ ప్రశంసా పత్రాన్ని ఇంపాక్ట్ ప్రెసిడెంట్ రామచంద్రుడు, వైస్ ప్రెసిడెంట్ మాధవి, ప్రముఖ సినిమా ఆర్టిస్ట్ ప్రదీప్ కుమార్ ల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ,,, సమాజంలో నెలకొన్న, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళలపై అత్యాచారాలు, ఇవి టీజింగ్, డ్రగ్స్, తదితర అభివృద్ధి నిరోధక అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రజల్ని చైతన్యవంతం చేస్తానని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు విద్యార్థులు,యువకులే అని అలాంటి వారి జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవడంలో ఇబ్బందులు పడుతుంటారని, వాళ్లలో వాళ్లకు తెలియకుండా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మోటివేషన్ క్లాస్ లు ఎంతో దోహద పడుతాయని,రానున్న కాలంలో జిల్లావ్యాప్తంగా అనేక పాఠశాలను తిరిగి విద్యార్థులను ఉత్తమ భవిష్యత్తు నిర్మాణం కోసం చైతన్యం చేయనున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ అవార్డుకి ఎంపిక చేసిన ఇంపాక్ట్ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో ఇంపాక్ట్ క్లబ్ ఏర్పాటు చేయబోతున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్లబ్ లో సమాజ సేవ చేయాలనుకున్న ప్రతి ఒక్కరు జాయిన్ కావచ్చు అని, భవిష్యత్తులో గొప్ప ఉపన్యాసకులుగా ఎదగడానికి, సమాజ సేవ చేయడానికి ఇంపాక్ట్ అవకాశం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని ముఖ్యంగా యువతీ యువకులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఇంపాక్ట్ ట్రైనర్ దీపిక ను కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రుణమాఫీ పూర్తి అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీని వదలం

- రైతులకు భరోసా ఇవ్వకుండా బడా కాంట్రాక్టర్ లకు కోట్లల్లో బిల్లులు చెల్లింపు
- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు




**మెదక్ నవభూమిప్రతినిధి:** తెలంగాణ లో రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలేది లేదని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి లు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథితులుగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి లు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతున్నారని అలాగే అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్లు వేటు వేస్తున్నట్లుఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకురెండు లక్షల రుణమాఫీ మీద చేతులెత్తే సిందన్నారు. ఇప్పటి వరకు రుణమాఫీ అయినవాళ్లు తక్కువ అని కానివాళ్లు ఎక్కువ అన్నారు. ఆరు మాసాలు గడుస్తున్నాఇప్పటికీ అందరికీ మాఫీ కావడం లేదన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దేవుళ్లమీద ఒట్టుపెట్టి రైతులను మోసం చేసిండని దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేయడం ఓ లెక్కా అడుగడుగునా దగా, అక్కా చెల్లెళ్లకు దగా, నిరుద్యోగులకు దగా,రైతులకు దగా, మహిళలకు దగా, ఆసరా పెన్షన్ దారులకు దగా అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ లో ప్రశ్నోత్తరాల సమయంలో మేం అడుగుతుంటే ప్రతిదాడులు చేస్తున్నారని, సమాధానం ఇవ్వకుండా అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తివేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, రుణమాఫీ తో పాటు వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి,యాసంగి రైతుబంధును ఊరించి, ఊరించి వేస్తున్నారు. రైతుబందు ఇవ్వమంటే డబ్బు లుండవు.బడా బడా కాంట్రాక్టర్లకు 14 కోట్ల బిల్లులు ఇచ్చారన్నారు.ప్రభుత్వం దగ్గరరిటైరైన ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవు,ఇవాళ 25వ తారీఖు, అంగన్ వాడీలకు జీతాలు పడలేదు.1వ తారీకునే జీతాలిస్తామని తప్పుడు మాటలు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో మాటలే తప్ప చేతలు లేవని రాష్ట్రంలో డబ్బులే లేవంటూ 20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో టెండర్లు ఎట్లా పిలుస్తున్నరని ప్రశ్నించారు.15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ టెంటర్లు,7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తు న్నారన్నారు. రైతులకురైతుబంధు, సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ వెంట పడుతూనే ఉంటామని

రైతుల పక్షాన ఈ కాంగ్రెస్ ను నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, ఫారూఖ్ హుస్సేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు జుబెర్, ఫాజిల్,తదితరులు ఉన్నారు

# అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**ములకలపల్లి మార్చి 25 నవభూమి:** రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సెంటర్ లో ప్రధాన రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కోటి సెంటర్ లో ఆరోగ్యశాఖ కమిషనరేట్ వద్ద ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చెప్పి ధర్నాలో పాల్గొనకుండా అడ్డుకొని ఆశా వర్కర్లపై మహిళలని చూడకుండా దాడులకు పాల్పడ్డా పోలీసులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో అరెస్టులు, నిర్బంధాలు ఉండవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు కల్పిస్తున్నామని ప్రశ్నించే గొంతులకు స్వేచ్ఛ కల్పిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలల్లో నిజాయితీ లేదని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల పై జరిగిన దాడిని ఖండించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా వ్యాధుల నివారణలో ఆశా వర్కర్లు ప్రధాన ప్రాతినిధ్యం వహిస్తున్న ఆశా వర్కర్లపై దాడిని వ్యతిరేకించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం రోజు ఆయన చెప్పిన మాటలలో ప్రజా పాలన ప్రభుత్వం లో ఎలాంటి అరెస్టులు ఉండవని ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ప్రశ్నించుకోవచ్చని చెప్పి ఆశా వర్కర్లపై దాడి చేయించడం సరైనది కాదని అన్నారు. ఆశా వర్కర్ల పై దౌర్జన్యాలు, దాడులకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు.